## క్లుప్తంగా

### నారాయణ విద్యార్థుల ప్రభంజనం



జనగామ రూరల్: పదో తరగతి ఫలితాల్లో నారాయణ విద్యాసంస్థల విద్యార్థుల ప్రభంజనం సృష్టించారని డీజీఎం రిజ్వానా, అర్‌ఐ వేణుకుమార్, అకాడమిక్ డీన్ విక్రమ్ తెలిపారు. జనగామలో స్థాపించిన ఏడాదిలోనే 100 శాతం ఫలితాలు సాధించడం జరిగిందని తెలిపారు. 7గురు 10 జీపీఏ, ముగ్గురు 9.7, ఇద్దరు 9.5 , ఇద్దరు 9.2 జీపీఏ సాధించారని చెప్పారు. ఈ సందర్భంగా విద్యార్థులను యజమాన్యం అభినంధించింది.

### శ్రీఅరబిందో విద్యార్థుల ప్రతిభ



పట్టణంలోని శ్రీ అరబిందో హైస్కూల్ విద్యార్థులు టెన్త్ ఫలితాల్లో ప్రతిభ కనబర్చారని పాఠశాల ప్రిన్సిపాల్ ఇ.ప్రభాకర్‌రెడ్డి తెలిపారు. 100 శాతం ఉత్తీర్ణత సాధించగా, ఐదుగురు 10జీపీఏ, 133 మంది 9.8, 11 మంది 9.7 జీపీఏ సాధించారన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులను పాఠశాల యాజమాన్యం అభినందించింది.

### సత్తా చాటిన అగాపే గుడ్‌షెఫర్డ్ విద్యార్థులు

పదో తరగతి పరీక్షా ఫలితాల్లో పట్టణంలోని సంజయ్‌నగర్‌లోని అగాపే గుడ్‌షెఫర్డ్ పాఠశాల విద్యార్థులు సత్తా చాటారని పాఠశాల యజమాన్యం కెఎం జాను, జయమని అన్నారు. 100 శాతం ఉత్తీర్ణత సాధించగా జాటోత్ అనిత 9.3 , కె మవ్వ 9.0 జీపీఏ సాధించారని చెప్పారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను అభినందించారు.

### రేవంత్‌రెడ్డి సర్కారుకు రెడ్డి కృతజ్ఞత సభ

జనగామ: రాష్ట్రంలో దశాబ్దాల పోరాటాన్ని గుర్తించి రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చేసిన రేవంత్‌రెడ్డి ప్రభుత్వానికి కృతజ్ఞతలు చెబుతూ ఈ నెల5వ తేదీన సభ నిర్వహించనున్నట్లు మున్సిపల్ కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ వంగాల కళ్యాణి మల్లారెడ్డి తెలిపారు. మంగళవారం ఆమె మాట్లాడుతూ హైదరాబాద్‌లోని సాగర్ రింగ్ రోడ్డు, అలేఖ్య టవర్స్ ఎదురుగా ఉన్న పిండి పుల్లారెడ్డి గార్డెన్‌లో ఉదయం 10 గటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు రెడ్డి కృతజ్ఞత సభ జరుగుతుందన్నారు. ఇందులో ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతూ, రెడ్ల హక్కుల కోసం పోరాడిన ఉద్యమాకులను సత్కరించడంతో పాటు గుర్తింపు పత్రం ఇవ్వనున్నట్లు చెప్పారు. కృతజ్ఞత సభకు రెడ్డి బంధువులు భారీగా తరలి వచ్చి విజయవంతం చేయాలని కోరారు.

### బీఆర్‌ఎస్ ఎంపీ అభ్యర్థులు గెలుపొందాలని పూజలు

జనగామ: పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్‌ఎస్ పార్టీ తరుపున పోటీ చేస్తున్న ఎంపీ అభ్యర్థులు విజయం సాధించాలని కోరుతూ జనగామకు చెందిన ఆ పార్టీ నాయకులు పానుగంటి ప్రవీణ్ కుమార్, తిప్పారపు విజయ్, సీస రాజు గౌడ్, కన్నారపు వంశీ మంగళవారం పుణ్యక్షేత్రం భద్రాచలంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. తెలంగాణలో అసమర్థ ప్రభుత్వానికి గుణపాఠం చెప్పేందుకు ప్రజలు బీఆర్‌ఎస్ ఎంపీ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించి ఆశీర్వదించాలని స్వామిని వేడుకోవడం జరిగిందన్నారు.

### గద్దర్ విజ్ఞాన కేంద్రాలను ఏర్పాటు చేయాలి

దేవరుప్పుల: ఆట, పాటతో సామాజిక ఆర్థిక సాంఘిక న్యాయం కోసం జీవితాన్ని త్యాగం చేసిన ప్రజా యుద్ధనౌక గద్దర్ పేరిట రాష్ట్ర ప్రభుత్వం విజ్ఞాన కేంద్రాలను ఏర్పాటు చేయాలని కరెన్సీపై అంబేడ్కర్ ఫొటో సాధన సమితి జాతీయ అధ్యక్షుడు, డాక్టర్ జెరిపోతుల పరశురామ్ డిమాండ్ చేశారు. మంగళవారం మండలంలోని కామారెడ్డిగూడెం బస్‌స్టేజీ వద్ద మహాజనగళం వ్యవస్థాపకుడు సురేష్ మహాజన్ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి గద్దర్ స్మారక విగ్రహాలతోపాటు విజ్ఞాన కేంద్రాలను ఏర్పాటు చేయాలనే డిమాండ్‌తో కూడిన కరపత్రాన్ని ఆయన ఆవిష్కరించారు. ఆగస్టు నెలలో సింగరాజుపల్లి గ్రామంలో గద్దర్ జయంతి సందర్భంగా స్మారక విగ్రహ ఏర్పాటుకు సన్నాహాలు చేస్తున్నట్టు పేర్కొన్నారు. జగన్, సూర్యపాల్, మహేశ్, మేడ స్వామి పాల్గొన్నారు.

### బీజేపీలో చేరిక

కొడకండ్ల: మండలంలోని రామవరం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు దుంబాల లక్ష్మణ్‌జీ ఆధ్వర్యంలో యువకులు, సీనియర్ కార్యకర్తలు మంగళవారం బీజేపీలో చేరారు. కాంగ్రెస్ పార్టీ విధానాలు నచ్చక కేంద్రంలో నరేంద్రమోదీ విధానాలకు ఆకర్షితులమై బీజేపీలో చేరినట్లు వారు తెలిపారు. వారికి వరంగల్ బీజేపీ అభ్యర్థి అరూరి రమేశ్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

# ‘పది’ ఫలితాల్లో మెరిసిన విద్యార్థులు



ఎస్.శ్రుతి

కొడకండ్ల: పదో తరగతి పరీక్ష ఫలితాల్లో కొడకండ్ల మండలంలోని ఆరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలు నూరుశాతం ఉత్తీర్ణత సాధించాయి. మొత్తం మండలంలోని ఎనిమిది ఉన్నత పాఠశాలలకు చెందిన 379 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 377 మంది ఉత్తీర్ణులైనారు. మండలకేంద్రంలోని తెలంగాణ బాలికల గురుకుల పాఠశాలలో 69 మందికి అందరు ఉత్తీర్ణులు కాగా ఎస్.శ్రుతి, ఈ.పూజిత, ఎల్.సాయిమన్విత, పి.అక్షయ, ఎస్.సిరిచందన, షేక్.సుహానా, డి.ప్రసన్నదేవి, కె.నివేదిత, ఎం.జోస్న, పి.శ్రీజ, ఎం. పావనిలు మొత్తం 11 మంది విద్యార్థులు 10 జీథే సాధించినట్లు ప్రిన్సిపాల్ తమ్మి దిలీప్‌కుమార్ తెలిపారు. గిర్నితండలోని మహాత్మజ్యోతిబాపూలే బాలికల గురుకుల పాఠశాలలో ఎస్.స్పందన, ఎం. వైష్ణవి, కె.ప్రణతి, ఎ. అశ్విని, ఎ. వర్షిణి, పి.అంకితలు 10 జీపీఏ సాధించారు. కొడకండ్ల ఉన్నత పాఠశాలలో ఎస్.రేణేశ్వరి 10 జీపీఏ సాధించింది. ఏడునూతుల, మొండ్రాయి ఉన్నత పాఠశాలలో, రామవరం, కస్తూరిబాలో నూరుశాతం ఫలితాలు సాధించగా మోడల్‌స్కూల్‌లో 98 మందికి 97 మంది ఉత్తీర్ణులైనారు. 10 జీపీఏ సాధించిన విద్యార్థులకు మండల విద్యా శాఖ నోడల్ ఆఫీసర్ గ్రేస్‌కేజీయారాణి అభినందనలు తెలిపారు.

#### చిల్పూరు మండలంలో..



శ్రీకీర్తి

చిల్పూరు: మండలంలో 9 ప్రభుత్వ ఉన్నత పాఠశాలలు, 1 కేజీబీవీ, 1 జ్యోతినికేతన్ పాఠశాలలుండగా 303 మంది విద్యార్థులు పరీక్షలు రాశారు. అందులో మల్కాపూర్ గ్రామానికి చెందిన మారపాక శ్రీకీర్తి, చిల్పూరుకు చెందిన భీమగోని కల్యాణ్‌రామ్ (జ్యోతినికేతన్ పాఠశాల), చిన్నపెండ్యాలకు నవ్య (జడ్పీహెచ్‌ఎస్ చిన్నపెండ్యాల) 10/10 జీపీఏ సాధించారు. కొండాపూర్‌కు చెందిన సిరిచందన (జ్యోతినికేతన్), చిల్పూరుకు చెందిన వైష్ణవి (జెడ్పీహెచ్‌ఎస్ చిల్పూరు), చిన్నపెండ్యాలకు చెందిన రవీందర్ (జడ్పీహెచ్‌ఎస్ చిన్నపెండ్యాల) 9.8 జీపీఏ సాధించారు. నవ్య, నిఖిత(కేజీబీవీ), పావని (జెడ్పీహెచ్‌ఎస్ మల్కాపూర్), కార్తీక, మనీష (జెడ్పీహెచ్‌ఎస్ పల్లగుట్ట) 9.7 జీపీఏ సాధించగా మిగతా విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారని మండల నోడల్ అధికారి దాసరి గోవర్ధన్ తెలిపారు.



నంచర్ల కీర్తి

జఫర్‌గఢ్: ఎస్సెస్సీ ఫలితాల్లో మండలంలోని మోడల్ స్కూల్, కస్తూర్బా, సోషల్ వెల్ఫేర్, తిమ్మంపేట, తిడుగు, హిమ్మత్‌నగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలల విద్యార్థులు ప్రతిభను కనబర్చి వందశాతం ఉత్తీర్ణత సాధించారు. మోడల్ స్కూల్ విద్యార్థిని నంచర్ల కీర్తి 10/10 జీపీఏ, పట్టూరి రీతిక 9.8 జీపీఏ సాధించింది.



లింగాలఘణపురం: 10 జీపీఏ సాధించిన స్నేహను సన్మానిస్తున్న హెచ్ఎం, ఉపాధ్యాయులు

#### లింగాలఘణపురంలో..

లింగాలఘణపురం: మండలంలో పదో తరగతి ఫలితాల్లో 98 శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. అందులో నవాబుపేట ఉన్నత పాఠశాలకు చెందిన రేగు స్నేహ 10 జీపీఏ సాధించి మండల టాపర్‌గా నిలిచింది. ప్రభుత్వ పాఠశాలకు చెందిన స్నేహ మండల టాపర్‌గా నిలవడంతో పాఠశాల హెచ్‌ఎం సత్యనారాయణ, ఉపాధ్యాయ బృందం ఆమెను సన్మానించారు. మోడల్ స్కూల్‌కు చెందిన బి.పూజిత, కె.అంజలి, వి.యోగిని, ఎం. సేతుకృష్ణ ప్రసాద్‌లు 9.7 జీపీఏ సాధించారు. ఇదిలా ఉండగా మండలంలో 10 ప్రభుత్వ, రెండు ప్రైవేట్ ఉన్నత పాఠశాలలు ఉండగా అందులో కళ్లెం, చీటూరు, వనపర్తి, కుందారం, మోడల్ స్కూల్ వంద శాతం, కస్తూర్బా, నవాబుపేట 98 శాతం, లింగాలఘణపురం 97 శాతం, నెల్లుట్ల 93, జీడికల్ 85 శాతం ఉత్తీర్ణత సాధించగా పీవీఆర్, ఎస్‌పీఆర్ ప్రైవేట్ స్కూల్ విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత సాధించారు.



సాయి పహనీద్రా, పల్లవి

రఘునాథపల్లి: పదో తరగతి పరీక్ష ఫలితాల్లో మండలంలోని కంచనపల్లి, కుర్చపల్లి, ఇబ్రహీంపూర్, గోవర్ధనగిరి, భాంజీపేట, గబ్బెట, మండలగూడెం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలు నూటికి నూరు శాతం ఫలితాలు సాధించి సత్తాచాటాయి. మండలంలోని 14 ఉన్నత పాఠశాలలు, కస్తూర్బా, మోడల్ స్కూల్‌తో పాటు నాలుగు ప్రైవేట్ పాఠశాలలకు చెందిన 487 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 475 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. వెల్ది మోడల్ స్కూల్‌కు చెందిన విద్యార్థి ఎం సాయి పహనీద్రా, ఖిలాషాపూర్ కస్తూర్బాకు చెందిన విద్యార్థినిలు కొంగరి పల్లవి, గూడెల్లి అనూషలు 9.5 జీపీఏతో మండల టాపర్లుగా నిలిచినట్లు మండల నోడల్ అధికారి రఘునందన్‌రెడ్డి తెలిపారు.



రాజేశ్వరి

నర్మెట: మండలంలో ఐదు ఉన్నత పాఠశాలలు, ఒక మోడల్ స్కూల్, గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాల, కస్తూర్బాంగాంధీ బాలికల పాఠశాల, తెలంగాణా సోషల్ వెల్ఫేర్ స్కూల్ (జనగాం, పెంబర్తి) తో పాటుగా సెయింట్ ఆన్స్ ఇంగ్లిష్ మీడియం పాఠశాల ఉంది. ఇందులో 152 విద్యార్థులు, 272 మంది విద్యార్థినులు పరీక్షలకు హాజరుకాగా ఇద్దరు బాలికలు మినహా మిగిలినవారు (99.53 శాతం) ఉత్తీర్ణులయ్యారు. తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్సియల్ నుంచి ఎస్.దీక్షిత, సెయింట్ ఆన్స్ పాఠశాల నుంచి ముగ్గురు ఎ.కావ్య, బి.వర్షిత, పి. డానియేల్ 10 జీపీఏ సాధించారు. నర్మెట మోడల్ స్కూల్ నుంచి ఇ.రాజేశ్వరి 9.8 జీపీఏ సాధించింది.

#### బచ్చన్నపేట మండలంలో..



ఎం. వరుణ్

బచ్చన్నపేట: పదో తరగతి ఫలితాల్లో మండలంలోని పలు పాఠశాలల విద్యార్థులు ఉత్తమ ఫలితాలను సాధించినారని విద్యా శాఖ మండల నోడల్ అధికారి కేవీఎల్ఎన్ మూర్తి తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ మండలంలోని 15 పాఠశాలల్లో 418 మంది విద్యార్థులు ఎస్ఎస్‌సీ పరీక్షలను రాయగా 406 మంది ఉత్తీర్ణత సాధించారని చెప్పారు. మండలంలోని కొన్నె, ఇటుకాలపల్లి, రామకృష్ణ విద్యాలయం, వాణి పాఠశాల, బిషప్ తుమ్మబాల, కస్తూర్బాగాంధీ పాఠశాల విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణతను సాధించారని తెలిపారు. ఆదర్శ పాఠశాల విద్యార్థి ఎం.వరుణ్ 9.8 జీపీఏ, రామకృష్ణ విద్యాలయం విద్యార్థులు దూస అన్నవి, గంజి రాజేశ్వరి 9.7 జీపీఏ, వాణి స్కూల్ విద్యార్థి ఎం. మణిదీప్ 9.7 జీపీఏ, బిషప్ తుమ్మబాల పాఠశాల విద్యార్థి టి. స్వప్న, కృష్ణ చైతన్యలు 9.5 జీపీఏ సాధించారని పేర్కొన్నారు.



ఏడెల్లి కావ్య

తరిగొప్పుల: పదోతరగతి పరీక్షా ఫలితాల్లో ప్రైవేట్ స్కూల్ విద్యార్థులు సత్తా చాటారు. మండలంలోని మరియాపూర్‌లో సెయింట్ ఆన్స్ ఇంగ్లిష్ మీడియం పాఠశాలకు చెందిన ముగ్గురు విద్యార్థులు 10/10 జీపీఏ సాధించగా, మండలంలోని పలు ప్రభుత్వ పాఠశాలకు సంబంధించి 153 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం విద్యార్థిని టి.మాధవి 9.3 జీపీఏ, సెయింట్ ఆన్స్ హైస్కూల్ విద్యార్థులు ఏడెల్లి కావ్య, పంగ దానియేల్, బైరోజు వర్షిత 10/10 జీపీఏ సాధించారు.

#### పాలకుర్తిలో..



అశ్వీత

పాలకుర్తి టౌన్: టెన్త్ ఫలితాల్లో మండల విద్యార్థులు ఉత్తమ ప్రతిభను చూపారని ఎంఎన్‌ఓ పోతుగంటి నర్సయ్య తెలిపారు. మండలంలో 706 మంది విద్యార్థులు పరీక్ష రాయగా 693 మంది పాసయ్యారని చెప్పారు. గూడూరు ప్రభుత్వ పాఠశాల, ముత్తారం, దర్దేపల్లి, మల్లంపల్లి జెడ్పీహెచ్‌ఎస్, గూడూరు టీటీడబ్ల్యూఆర్ విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారన్నారు. ఎం. వైష్ణవి 9.5 జీపీఏ, మల్లంపల్లికి చెందిన కె. అంజలి 9.8, బి. పల్లవి 9.7, వావిలాలకు చెందిన పి.అక్షయ 9.7, కె.దుర్గాప్రసాద్ 9.7 జీపీఏ సాధించారని తెలిపారు.



కె.రుహాన్సీ

దేవరుప్పుల: మండలంలోని పది ప్రభుత్వ ఉన్నత పాఠశాలలతోపాటు మూడు ప్రైవేట్, కస్తూర్బా బాలికల హాస్టల్‌కు చెందిన విద్యార్థులు మొత్తం 390 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 386 మంది ఉత్తీర్ణతో 99.23 శాతం నమోదైంది. మండలంలోని కోలుకొండ హైస్కూల్‌కు చెందిన భూక్య నవీన్ 10 జీపీఏ సాధించగా ప్రైవేట్ పాఠశాలలో బాలయేసు ఇంగ్లిష్ మీడియం హైస్కూల్‌కు చెందిన కునుసోతు ఝాన్సీ బాయి, టి.హేమలతలు 10 జీపీఏ సాధించి మండల టాపర్‌గా నిలిచారు. ఇదే పాఠశాలకు చెందిన సీహెచ్ యామిని, ఎస్.సుస్మిత, స్ శ్రావ్య, టి.శ్రీనందని 9.8 జీపీఏతో మండల ద్వితయ స్థానం సాధించారు. మండల టాపర్‌గా నిలువడంతో బాలయేసు పాఠశాల యాజమాన్యం బాణాసంచాకాల్చి సంబరాలు జరుపుకున్నారు.



జి.రోహిత్

స్టేషన్‌ఘన్‌పూర్: పదో తరగతి వార్షిక పరీక్ష ఫలితాల్లో స్టేషన్‌ఘన్‌పూర్ మండలం నుంచి మొత్తంగా 96.70 శాతం ఉత్తీర్ణత సాధించారు. మండలంలో జెడ్పీఎస్ఎస్‌లతో పాటు మాడల్‌స్కూల్, కేజీబీవీ, మైనార్టీ, ఆశ్రమ, సోషల్‌వెల్ఫేర్, మహాత్మాగాంధీ జ్యోతిరావుపూలే పాఠశాలలతో మొత్తం 14 ప్రభుత్వ, 7 ప్రైవేటు పాఠశాలలు ఉన్నాయి. 21 పాఠశాలల నుంచి 970 మంది ఎస్ఎస్‌సీ పరీక్షలు రాయగా 96.70 ఉత్తీర్ణతతో 938 మంది ఉత్తీర్ణత సాధించారు. ఘన్‌పూర్ సోషల్ వెల్ఫేర్ స్కూల్‌కు చెందిన జి.రోహిత్, సెయింట్ మే రీస్ హైస్కూల్ నుంచి అనుముల పూజ, ఓయాసిస్ హైస్కూల్ నుంచి కె.అంజలి, హోలీ క్రాస్ పాఠశాల నుంచి బత్తిని స్పందన, మహాత్మా జ్యోతిరావు పూలే స్కూల్ నుంచి ఎం.యశ్వంత్ 10 జీపీఏ సాధించారు. అదేవిధంగా ఎం.కళ్యాణి (తాటికొండ, జెడ్పీఎస్ఎస్), శ్రీజ, వైష్ణవి(సెయింట్ థామస్ హైస్కూల్, స్టేషన్‌ఘన్‌పూర్), జి.వర్షిత (లిటిల్‌ఫ్లవర్ స్కూల్), పి.హారిక, మీరున్నీషా, ఎండి.శిరీన్, (ప్రభుత్వ మైనార్టీ స్కూల్), కుంట రమ్య(సేయింట్ మేరీస్ స్కూల్), ఎ.నవ్య, ఎం.ఇంద్రజ (ఓయాసిస్ హైస్కూల్), సాంబారి కీర్తన (హోలీక్రాస్), బండారి చరణ్(జ్యోతిబాపూలే బాలుర) 9.8 జీపీఏ సాధించారు.



యాసిన్

జనగామరూరల్: పట్టణంలోని జెడ్పీ ఎస్ఎస్ బాలిక పాఠశాల విద్యార్థులు పదవ తరగతి ఫలితాల్లో ఉత్తమ ప్రతిభను ప్రదర్శించారు. ఎండీ యాసీన్ 10జీపీఏ సాధించగా అయేషా ఫాతిమా 9.8, బోల్లం అక్షయ 9.8 సాధించారు. చౌడారం కేజీబీవీ విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారని ఎస్‌ఓ రాణి తెలిపారు. ఎం శ్రావణి 10, జి. వినూత్న 9.8, ఎస్ అర్చన 9.7 జీపీఏ సాధించారని చెప్పారు. గానుగపహాడ్ జెడ్పీ ఎస్ఎస్ విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత సాధించారని హెచ్ఎం రాజేందర్ తెలిపారు. పోలాల శ్రావ్య 9.5 జీపీఏ సాధించింది.

### సెయింట్ మేరీస్ విజయకేతనం



జనగామ రూరల్: పదో తరగతి ఫలితాల్లో పట్టణంలోని హైదరాబాద్ రోడ్డులో గల సెయింట్ మేరీస్ విద్యార్థులు విజయకేతనం ఎగురవేశారని పాఠశాల డైరెక్టర్ తుమ్మ ఉదయ్ భాస్కర్‌రెడ్డి, ప్రిన్సిపాల్ జైమోన్ థామస్ అన్నారు. 137 మంది విద్యార్థులకు 11 మంది విద్యార్థులు 10 జీపీఏ సాధించారని తెలిపారు. 17 మంది విద్యార్థులు 9.8 , 105 మంది 9 జీపీఏకు పైన సాధించారని అన్నారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులను, తల్లిదండ్రులను పాఠశాల యాజమాన్యం అభినందించింది. 10 జీపీఏ సాధించిన వారిలో ఎ.భవ్యశ్రీ, బి. శివాని, డి. కృష్ణప్రసన్న, ఇ.రిషిత రెడ్డి, సానియా, మనీషా, అంజలి, వెన్నెల, గాయత్రి, సాయిచరణ్, శౌమిక్ ఉన్నారు.

### నెహ్రూ పార్క్ రోడ్డు సెయింట్ మేరీస్ విద్యార్థుల విజయదుందుభి



టెన్త్ ఫలితాల్లో పట్టణంలోని నెహ్రూ పార్క్ రోడ్డులో గల సెయింట్ మేరీస్ హైస్కూల్ విద్యార్థులు విజయదుందుభి మోగించారని పాఠశాల కరస్పాండెంట్ పద్మశ్రీ దేవి, ప్రిన్సిపాల్ బసాని శ్రీధర్‌రెడ్డి తెలిపారు. పాఠశాలలోని 48 మంది విద్యార్థులకు అందరు ఉత్తీర్ణత సాధించారని అన్నారు. ముగ్గురు 10 జీపీఏ సాధించగా 26 మంది 9 జీపీఏ సాధించారని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులను వారు అభినందించారు.

### ‘సెయింట్ పాల్స్’ విద్యార్థుల ప్రతిభ



జనగామ రూరల్: పదో తరగతి ఫలితాల్లో పట్టణంలోని నెహ్రూ పార్క్ వద్ద గల సెయింట్ పాల్స్ హైస్కూల్ విద్యార్థులు ఉత్తమ ప్రతిభను చాటారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎన్.మరియా జోసెఫ్ తెలిపారు. 158 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా 100 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు. ఇందులో 13 మంది విద్యార్థులు 10/10జీపీఏ, 20 మంది 9.8, 15 మంది 9.5 జీపీఏ సాధించారని అన్నారు. విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించేందుకు కృషి చేసిన ఉపాధ్యాయలను అభినందించారు. ఈ సందర్భంగా కేక్‌కట్ చేసి సంబరాలు చేసుకున్నారు.

# ‘చామల’ గెలుపునకు పాటుపడాలి

బచ్చన్నపేట: కాంగ్రెస్ పార్టీ భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి గెలుపుకు ప్రతి ఒక్కరూ పాటు పడాలని టీపీసీసీ అధికార ప్రతినిధి, నియోజకవర్గ కోఆర్డినేటర్ మడికంటి గంగా భవానిరెడ్డి కోరారు. మంగళవారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో కార్యకర్తలతో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. ప్రభుత్వం ఎన్నికల సమయంలో హామీ ఇచ్చిన ఆరు గ్యారంటీల్లో ఐదింటిని ఇప్పటికే అమలు చేసినది అన్నారు. నేడు(బుధవారం) మండల కేంద్రంలో నిర్వహించే కార్నర్ మీటింగ్‌కు హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు నూకల బాల్‌రెడ్డి, మాజీ సర్పంచ్‌లు మాసనేట రవీందర్‌రెడ్డి, వేముల వెంకట్‌గౌడ్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### మహిళల చూపు కాంగ్రెస్ వైపే

జనగామ: రాష్ట్రంలో మహిళలు కాంగ్రెస్ వైపే ఉన్నారని, పార్లమెంట్ ఎన్నికల్లో పార్టీ తరుపున పోటీ చేస్తున్న ఎంపీ అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపిస్తారని 17 వ వార్డు కౌన్సిలర్ జక్కుల అనితవేణుమాధవ్ అన్నారు. మంగళవారం పట్టణంలోని వార్డుల్లో ఎంపీ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి తరుపున మహిళలతో కలిసి అనిత ఇంటింట ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో పాటు ఆరు గ్యారంటీలను ప్రజలకు తెలియజేస్తూ ఓటు వేయాలని అభ్యర్థించారు. గత అసెంబ్లీ ఎన్ని కల్లో కేసీఆర్‌ను ఇంటికి పంపించిన మహిళలు.. రాహుల్ గాంధీని ప్రధాన మంత్రి చేసేందుకు సిద్ధమయ్యారన్నారు. నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### ‘ఏకశిల’ ప్రభంజనం



జనగామ రూరల్: పది ఫలితాల్లో పట్టణంలోని ఏకశిల పబ్లిక్ స్కూల్ విద్యార్థులు 100 శాతం ఉత్తీర్ణత సాధించి సత్తా చాటారని పాఠశాల సెక్రటరీ ఉపేందర్‌రెడ్డి తెలిపారు. కాగా, 33 మంది 10/10, 33 మంది 9.8, 19 మంది 9.7 జీపీఏ సాధించినట్లు తెలిపారు. 150 మంది విద్యార్థులకు 127 మంది విద్యార్థులు 90 శాతం ఉత్తీర్ణత సాధించారని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులను పాఠశాల యజమాన్యం అభినందించింది.

# సాదాసీదాగా మండల సర్వసభ్య సమావేశం

నర్మెట: స్థానిక మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో ఎంపీపీ తేజావత్ గోవర్ధన్ అధ్యక్షతన మంగళవారం ఏర్పాటు చేసిన సర్వసభ్య సమావేశం సాదాసీదాగా ముగిసింది. సర్పంచ్‌ల పదవీ కాలం ముగియడం, ఎన్నికల నిబంధనల కారణంగా అభివృద్ధి పనులపై కొత్త ప్రతిపాదనలు లేకుండానే సమావేశాన్ని మమ అనిపించారు. ఎన్ని కల అనంతరం అభివృద్ధి పనులపై సమావేశం ఏ ర్పాటు చేయనున్నట్లు ఎంపీపీఙ తెలిపారు. ప్రజా ప్రతినిధులు, ఆయాశాఖల అధికారులు ఉన్నారు.

# ఎస్సీ, ఎస్టీ, బీసీల పక్షపాతి కాంగ్రెస్

స్టేషన్‌ఘన్‌పూర్: కాంగ్రెస్ పార్టీ మొదటి నుంచి ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల పక్షపాతిగా ఆయా వర్గాల అభ్యున్నతికి కృషి చేస్తుందని కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా కన్వీనర్ కనకం రమేశ్ అన్నారు. డివిజన్ కేంద్రంలోని కాంగ్రెస్‌పార్టీ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. వరంగల్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ కడియం కావ్య గెలుపే లక్ష్యంగా నాయకులు, కార్యకర్తలు పాటుపడాలని ఆయన కోరారు. నాయకులు చింత ఎల్లయ్య, సింగపురం వెంకటయ్య, కుందూరు వెంకట్‌రెడ్డి, గట్టు చేరాలు, గాండ్ల మల్లికార్జున్ పాల్గొన్నారు.

### ఎమ్మెల్సీ అభ్యర్థిగా వాసుదేవరెడ్డికి అవకాశం ఇవ్వాలి

జనగామ: బీఆర్‌ఎస్ పార్టీ నుంచి వరంగల్, నల్లగొండ, ఖమ్మం పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా తెలంగాణ ఉద్యమకారుడు, కాకతీయ యూనివర్సిటీ జేఏసీ చైర్మన్ కేతిరెడ్డి వాసుదేవరెడ్డికి అవకాశం ఇవ్వాలని ఆ పార్టీ సీనియర్ నాయకులు కందుకూరి ప్రభాకర్ కోరారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ స్వరాష్ట్రం కోసం ఎన్నో ఉద్యమాలు చేసి, పోలీసు కేసులు, రౌడీషీట్‌ను లెక్కచేయకుండా తన ప్రాణాలను ఫణంగా పెట్టిన వాసుదేవరెడ్డి ఎమ్మెల్సీ అభ్యర్థికి అర్హుడన్నారు. మూడు జిల్లాల్లో అనేక పరిచయాలు కలిగిన ఆయనకు టికెట్ ఇస్తే, తప్పకుండా విజయం సాధిస్తాడన్నారు.

#### పరామర్శ

స్టేషన్‌ఘన్‌పూర్: శివునిపల్లికి చెందిన వ్యాపారి, లక్ష్మీ వేంకటేశ్వరస్వామి దేవస్థానం ధర్మకర్త అయిన గోలి ప్రశాంత్‌గుప్తా(59) అనారోగ్యంతో బాధపడుతూ మంగళవారం మృతిచెందాడు. మృతుడి భార్య గోలి లక్ష్మి శివునిపల్లి మాజీ సర్పంచ్‌గా పనిచేశారు. ప్రశాంత్ మృతిపట్ల స్థానిక వ్యాపారులు, ఆర్యవైశ్యులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు ప్రగాఢ సంతాపం తెలిపారు. కాగా, విషయం తెలుసుకున్న ఘన్‌పూర్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య మృతదేహాన్ని సందర్శించి నివాళులు అర్పించి ప్రగాఢ సంతాపం తెలిపారు.

#### చెక్‌పోస్ట్ వద్ద రూ.69 వేలు పట్టివేత

కొడకండ్ల : మండలంలోని గిర్నితండా చెక్‌పోస్ట్ వద్ద రూ.69 వేల నగదును పట్టుకున్నట్లు పాలకుర్తి సీఐ మహేందర్‌రెడ్డి తెలిపారు. మంగళవారం చెక్‌పోస్ట్ వద్ద వాహనాలు తనిఖీ చేయగా సూర్యాపేట జిల్లా చిల్పూరుకు చెందిన మాలోత్ చంద్రు షిఫ్ట్ కారులో రూ.69 వేల నగదు లభ్యమైందన్నారు. ఈ నగదుకు ఎలాంటి ఆధారాలు చూపకపోవడంతో సీజ్ చేసి తగు చర్యల నిమిత్తం త్రీమెన్ కమిటీకి నివేదించినట్లు సీఐ తెలిపారు. ఎస్సై చెన్నకేశవులు, ఎస్ఎస్‌టీ టీం, సీఆర్‌పీఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.

#### హత్య కేసులో నిందితుడి రిమాండ్

లింగాలఘణపురం: మండలంలోని కుందారానికి చెందిన జక్కుల సంపత్ హత్య కేసులో పాలకుర్తి మండలం గూడూరు గ్రామ పంచాయతీ కృష్ణాపురం తండాకు చెందిన బోడ విక్రమ్ అలియాస్ కృష్ణను మంగళవారం అరెస్టు చేసి రిమాండ్‌కు పంపినట్లు ఎస్సై చింత రాజు తెలిపారు.

#### పోలింగ్‌కేంద్రాల పరిశీలన

కొడకండ్ల: మండలంలోని పోలింగ్ కేంద్రాలను వర్ధన్నపేట ఏసీపీ నర్సయ్య మంగళవారం పరిశీలించారు. ఏడునూతుల, నర్సింగాపురం, రంగాపురం, కొడకండ్ల, రామవరం, మొండ్రాయి గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాలను ఏసీపీ పరిశీలించి శాంతియుత వాతావరణంలో ప్రశాంతంగా ఎన్నికల నిర్వహణకు ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. అనంతరం గిర్నితండ చెక్‌పోస్ట్‌ను సందర్శించి వాహన తనిఖీలను ఏసీపీ పరిశీలించారు. పాలకుర్తి సీఐ మహేందర్‌రెడ్డి, ఎస్సై శ్రావణ్‌కుమార్ పాల్గొన్నారు.

#### ఓటుహక్కును వినియోగించుకోవాలి

స్టేషన్‌ఘన్‌పూర్: ఓటుహక్కు కలిగిన ప్రతీ ఒక్కరూ నిర్భయంగా తమ ఓటుహక్కును వినియోగించుకోవాలని స్టేషన్‌ఘన్‌పూర్ ఏసీపీ భీమ్‌శర్మ అన్నారు. పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో డివిజన్ కేంద్రమైన స్టేషన్‌ఘన్‌పూర్‌తో పాటు మేజర్ గ్రామపంచాయతీలైన శివునిపల్లి, ఇప్పగూడెం గ్రామాల్లో మంగళవారం పోలీసు కవాతు నిర్వహించారు. సీఐ ముస్క రాజు, ఎస్ఐలు నాగరాజు, వినయ్, సీఆర్‌పీఎఫ్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

#### ‘ఎస్సీ వర్గీకరణ పేరిట మరోసారి బీజేపీ దగా’

దేవరుప్పుల: ఎస్సీ వర్గీకరణ చేస్తామని గత ఎన్నికల మాదిరిగానే బీజేపీ మరోసారి దగా చేయడం ఖాయమనీ ఎమ్మార్పీఎస్(మేడిపాపన్న వర్గం) పాలకుర్తి నియోజకవర్గ ఇన్‌చార్జ్ మేడ స్వామి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్(ఎంపీ)మండల అధ్యక్షుడు మహంకాళి విష్ణు అధ్యక్షతన నిర్వహించిన మండల ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సమావేశంలో ఉపేందర్, శోభన్, ఎల్లయ్య, మధు, పరశురాములు, కర్ణాకర్, నర్సయ్య, శివకుమార్, వేణు, రామ్, హరిప్రసాద్, నగేష్, సుగుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

#### ఆర్థికసాయం

బచ్చన్నపేట: మండల కేంద్రంలో కాంగ్రెస్ కార్యకర్త రాగిశెట్టి కిషన్ భార్య మృతి చెందగా బాధిత కుటుంబానికి, రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ కార్యకర్త కర్రె రవికి ఆ పార్టీ సీనియర్ నాయకుడు జంగిటి విద్యానాథ్ ఆర్థికసాయం మంగళవారం అందజేశారు.

## సంక్షిప్త సమాచారం

#### పరామర్శ

నర్మెట: మండలంలోని కన్నెబోయినగూడెంకు చెందిన బీఆర్‌ఎస్ సీనియర్ నాయకుడు గొల్లపల్లి కరుణాకర్ తండ్రి చంద్రయ్య (75) అనారోగ్యంతో మృతిచెందాడు. కాగా, మంగళవారం బాధిత కుటుంబాన్ని పరామర్శించిన బీఆర్‌ఎస్ ఉమ్మడి మండలాల కన్వీనర్ పెద్ది రాజిరెడ్డి రూ. 5 వేలు సాయం అందజేశారు.

#### చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

పాలకుర్తి: పాలకుర్తి మండలం పెద్ద తండా(కె) గ్రామ పంచాయతి పరిధిలో సీనియర్ కాంగ్రెస్ నాయకుడు బానోత్ సందర్ నాయక్(50) అనారోగ్యంతో హైదరాబాద్‌లో చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందాడు. కాగా ఆయన మృతదేహాన్ని కాంగ్రెస్ నాయకులు సందర్శించి నివాళులర్పించారు.

#### ప్రమాదవశాత్తు పైపులు దగ్ధం

బచ్చన్నపేట: ప్రమాదవశాత్తు షాట్ సర్క్యూట్‌తో సాగునీటిని సరఫరా చేసే పైపులు, కొబ్బరి చెట్లు దగ్ధమైన సంఘటన మండలంలోని కట్కూర్ గ్రామంలో మంగళవారం చోటుచేసుకుంది. బాధిత రైతు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన శాడగొండ కర్ణాకర్‌రెడ్డి వ్యవసాయ బావి వద్ద చుట్టు పక్కల బావులకు కరెంటు సప్లై కోసం వైర్లను వేశారు. ఆ వైర్లు ఒకదాని కొకటి తాకి షాట్ సర్క్యూట్‌తో మంటలు చెలరేగి పైపులు, కొబ్బరి చెట్లు, వరి పైరు దగ్ధమైంది.

#### వరి పంట..

రఘునాథపల్లి: ప్రమాదవశాత్తు మంటలు వ్యాప్తిచెంది చేతి కందిన వరి పంట దగ్ధమైన సంఘటన మండలంలోని ఖిలాషాపూర్‌లో మంగళవారం చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన రాపాక నాగరాజుకు చెందిన వరి పంట కోతకు రాగా హార్వెస్టర్ మిషన్ సకాలంలో రాక పోవడంతో కోయకుండా అలాగే ఉంది. మంగళవారం వరి పంట చుట్టూ ప్రమాదవశాత్తు మంటలు వ్యాప్తి చెందగా స్థానికుల సమాచారంతో బాధిత రైతు పరుగున వచ్చి నీళ్లు చల్లగా అప్పటికె అర ఎకరం వరి పంట అగ్నికి కాలిపోయింది. సుమారు రూ.50 వేల నష్టం జరిగినట్లు బాధితుడు నాగరాజు తెలిపారు.

#### ఉద్యోగ విరమణ సహజం

నర్మెట: ప్రభుత్వ ఉద్యోగులకు పదోన్నతులు ఉద్యోగ విరమణ సహజమని జెడ్పీ సీఈఓ అనిల్ కుమార్ అన్నారు. ఎంపీడీఓ ఎండి ఖాజామొహిఉద్దీన్ ఉద్యోగ విరమణ సందర్భంగా మండలకేంద్రంలోని వినాయక గార్డెన్స్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన వీడ్కోలు సన్మాన సమావేశానికి ముఖ్య అతిథిగా ఆయన పాల్గొని మాట్లాడారు. డీఏఓ వినోద్ కుమార్, హౌసింగ్ ఈఈ, మండల ప్రత్యేక అధికారి దామోదర్ రావు, తహసీల్దార్ మహిపాల్ రెడ్డి, పీఆర్‌డీఈ ముదిగొండ చంద్రశేఖర్, ఏఈ ప్రదీప్, ఆర్‌డబ్ల్యూఎస్ ప్రశాంత్ పాల్గొన్నారు.

#### కాంగ్రెస్ గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

స్టేషన్‌ఘన్‌పూర్: పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ వరంగల్ అభ్యర్థి డాక్టర్ కడియం కావ్య గెలుపుయే లక్ష్యంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని పార్టీ శివునిపల్లి గ్రామశాఖ అధ్యక్షుడు నీల రాములుముదిరాజ్ అన్నారు. మండలంలోని శివునిపల్లిలో పార్టీ గ్రామస్థాయి సమన్వయ కమిటీ సమావేశాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.

#### కలిసికట్టుగా పనిచేద్దాం..

చిల్పూరు: పార్టీలను పక్కన బెట్టి అందరం కాంగ్రెస్ పార్టీ వరంగల్ ఎంపీ అభ్యర్థి కడియం కావ్య గెలుపునకు కృషిచేద్దామని పార్టీ మండల అధ్యక్షుడు గడ్డమీది సురేష్ పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో మంగళవారం టీపీసీసీ కార్యదర్శి సింగపురం ఇందిర, ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఆదేశాల మేరకు సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలుసూచనలు చేశారు.

#### ఉపాధిహామీ కేంద్రప్రభుత్వ పథకమే

నర్మెట: రాష్ట్రంలో అమలవుతున్న పథకాలన్నీ కేంద్ర ప్రభుత్వం అందిస్తున్నవేనని, ఉపాధిహామీ అందులో భాగమేనని బీజేవైఎం మండల శాఖ అధ్యక్షుడు బొల్లం అవినాష్ అన్నారు. వెల్దండలో పనిప్రదేశంలోని కూలీలను మంగళవారం కలిసి బీజేపీని గెలిపించాలని కరపత్రాలను అందజేశారు. పార్టీ భువనగిరి ఎంపీ అభ్యర్థి బూర నర్సయ్యగౌడ్ కమలం పువ్వుగుర్తుకే ఓటు వేసి గెలిపించాలని కోరారు.

బచ్చన్నపేట: పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ భువనగిరి ఎంపీ అభ్యర్థి బూర నర్సయ్యగౌడ్‌కు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని పార్టీ నాయకుడు సద్ది సోమిరెడ్డి పిలుపునిచ్చారు. మండలంలోని పోచన్నపేట గ్రామంలో ఆయన మంగళవారం ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గద్ద రాజు, జంజాల సురేష్, గడ్డోజు రవీంద్రచారి, గద్ద శ్రీకాంత్, ప్రవీణ్, సాంబయ్య పాల్గొన్నారు.

#### ఎన్నికల నిర్వహణకు సహకరించాలి

రఘునాథపల్లి: ప్రశాంతంగా లోక్‌సభ ఎన్నికల నిర్వహణకు ప్రతి ఒక్కరూ సహకరించాలని జనగామ రూరల్ సీఐ ఎలబోయిన శ్రీనివాస్‌యాదవ్ అన్నారు. పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ప్రతి పౌరుడు తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకునేలా భరోసా కల్పించేందుకు మంగళవారం మండలంలోని కంచనపల్లిలో కేంద్ర సాయుధ బలగాలతో కవాతు నిర్వహించారు. సర్కిల్ పరిధిలోని ఎస్సైలు దూదిమెట్ల నరేష్, రాజేందర్, సీహెచ్ రాజు పాల్గొన్నారు.

#### బీజేపీతోనే ప్రజాసంక్షేమం

చిల్పూరు: బీజేపీతోనే ప్రజా సంక్షేమ పాలన సాధ్యమని కావున ప్రతి ఒక్కరూ పువ్వుగుర్తుకు ఓటువేయాలని పార్టీ వరంగల్ ఎంపీ అభ్యర్థి అరూరి రమేష్ అన్నారు. మండలంలోని పలు గ్రామాల్లో పార్టీ మండల అధ్యక్షుడు గంటె ఉపేందర్‌యాదవ్ అధ్యతన ఏర్పాటు చేయగా ఆయన మాట్లాడారు. జిల్లా అధ్యక్షుడు దశమంతరెడ్డి, వెంకటేష్, చిలుక విజయరావు, సంపత్‌రెడ్డి, బాల్నె శ్రీనివాస్ పాల్గొన్నారు.

#### కాంగ్రెస్ సీనియర్ నాయకుడి మృతి

దేవరుప్పుల : మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు కలకుంట్ల యాదగిరి(64) మంగళవారం అనారోగ్యంతో మృతి చెందారు. కాగా, యాదగిరి మృతి పట్ల పలువురు నాయకులు ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు.